# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
16-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 364

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి

# గుడ్ బై!



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి షాక్. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ జెండా మోసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రచారం నడుస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలతో ఆయన తీవ్ర మనస్థాపనతో ఉన్నారు. అందుకే తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు తగిన గౌరవం దక్కడం లేదని ఆవేదనతో ఉన్నారు.

### నాలుగు దశాబ్దాల అనుబంధానికి కటీఫ్

### కెసిఆర్, కేటీఆర్‌తో సమావేశం

### గులాబీ పార్టీలో చేరేందుకు నిర్ణయం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

ఈ నేపథ్యంలో ఎన్ని రోజులు ఏ పార్టీపై పోరాటం చేశారో.. అదే పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. త్వరలో ఆయన గులాబీ పార్టీలో చేరుతారని ప్రచారం నడుస్తోంది.కెసిఆర్ తో పాటు కేటీఆర్ కు ఆయన టచ్ లోకి వెళ్లారని..

2లో

## చంచల్ గూడ జైలుకు

# రోహిత్ రెడ్డి

- మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో రిమాండ్
- 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు
- రోహిత్ రెడ్డి సోదరుడు, మరొకరికి కూడా
- ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కూ పాజిటివ్
- స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేసిన పోలీసులు



మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డిని పోలీసులు జైలుకు పంపించారు. రోహిత్ రెడ్డితోపాటు శనివారం రాత్రి ఈగల్ టీం దాడుల్లో పట్టుబడిన ఆయన సోదరుడు రితేశ్ రెడ్డిని, నమత్ శర్మ అనే మరో వ్యక్తిని కోర్టులో హాజరు పరచగా..

# నాగబాబుకు ఒక నియోజకవర్గం!



### శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పై ఫోకస్

### తరచూ పర్యటనలు

### వైసిపి నుంచి చేరికలకు ప్రోత్సాహం


### స్థానికంగానే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** జనసేన విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. ప్రధానంగా ఈసారి ఉత్తరాంధ్ర పై ఫోకస్ చేస్తోంది. ఈ కార్యక్రమం అయినా జనసేన తరపున ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభించడం ఇప్పుడు సంప్రదాయంగా మారింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గిరిజనుల మధ్య జరుపుకున్నారు.

- మిగతా 2వ పేజీలో

# 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు జంప్!

### గులాబీ పార్టీకి షాక్




ఆపరేషన్ బీఆర్ఎస్-2

మొదలైందా? గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరేందుకు తెరవెనుక ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయా? ఎమ్మెల్యేలపై అనర్హత కొలిక్కి రావడంతో కొత్త ప్రయత్నం మొదలైందా? గులాబీ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా సీఎం రేవంత్ పావులు కదుపుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.

### అనర్హత వేటు భయం తొలగడంతో పావులు

### తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కాంగ్రెస్లో జంప్ చేసిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. అయితే ఇప్పుడు అదే అదునుగా మరో 10 మంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అనర్హత వేటు భయం ఒకవైపు పోయింది. ఇంకోవైపు బీఆర్ఎస్ పరిస్థితి ఆశాజనకంగా లేదు. అందుకే గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కదలిక మొదలయిందని.. కాంగ్రెస్ పార్టీ నుంచి పావులు కదపడం ప్రారంభం కావడంతో బిఆర్ఎస్ నుంచి చేరికలు ప్రారంభం అవుతాయి అన్న విశ్లేషణలు వస్తున్నాయి.

**రేవంత్ గట్టి ప్రయత్నం**

మొన్నటి ఎన్నికల్లో గులాబీ పార్టీ 36 స్థానాల్లో విజయం సాధించింది.

2లో



## మెట్రో టేకోవర్ చెల్లింపులపై స్పష్టత

### బడ్జెట్ సమావేశాల్లో నిధుల విడుదల

### రూ.13వేల కోట్ల బ్యాంకు రుణాలు

### 3 శాతం వడ్డీతో అందజేయనున్న ఐఆర్ఎఫ్‌సీ

### నెలాఖరు వరకు టేకోవర్ పూర్తి

మెట్రో టేకోవర్ ప్రక్రియ ఊపందుకుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ నెలాఖరులోగా ప్రాజెక్టును స్వాదీనం చేసుకొనే దిశగా ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసింది. ఎల్అండ్‌టీ సంస్థకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వమే చెల్లించే అవకాశం ఉంది. 16వ తేదీ నుంచి జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. మెట్రో టేకోవర్‌లో భాగంగా రూ.15 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకోనున్న సంగతి తెలిసిందే..

2లో

## డ్రగ్స్‌కు పూర్తిగా వ్యతిరేకం

### ‘ఎక్స్’లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### బాధ్యతాయుత పదవుల్లో ఉండి డ్రగ్స్ వాడడం దురదృష్టకరం

### ప్రతి డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరంగా నోటీసులిస్తా

## వివేకానంద హత్య కేసు

# మిస్టరీకి ఏడేళ్లు!

- ఆధారాలు లేవా? చెరిపేశారా?
- కేసు క్లోజ్ అంటున్న సిబిఐ
- అనుమానాలున్నాయంటున్న కుమార్తె సునీత
- ఏడేళ్ల పోరాటానికి దక్కని ఫలితం

**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో:** ఆయన మాజీ ముఖ్యమంత్రి సోదరుడు.. మరో మాజీ ముఖ్యమంత్రి బాబాయ్.. ఆపై రాష్ట్రానికి మాజీ మంత్రి.. మాజీ ఎంపీ తో పాటు ఎమ్మెల్యే కూడాను. అటువంటి వ్యక్తి హత్యకు గురై ఏడు సంవత్సరాలు అవుతోంది. కానీ ఎంతవరకు మాత్రం నిందితులకు శిక్ష పడలేదు. హత్య కేసు తేలలేదు. దేశంలోనే అత్యంత హై ప్రొఫైల్ కేసు ఇది.



2లో

## అవమానంతో రగిలిపోతున్న

# పిఠాపురం వర్మ!

### నామినేటెడ్ పదవి ఇవ్వని ప్రభుత్వం

### పట్టించుకోని జనసేన నాయకత్వం

### సొంత పార్టీ నుంచి ఆదరణ కరువు



**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో** :పిఠాపురం వర్మ విసిగిపోయారు. ఇలా అయితే పిఠాపురంలో రాజకీయాలు చేయలేమని తేల్చేశారు. తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబు అంటేనే పిఠాపురంలో విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకంటే ఘోరం ఉంటుందా అని ప్రశ్నిస్తున్నారు.




# చంచల్ గూడ జైలుకు రోహిత్ రెడ్డి

ముగ్గురికీ న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ మేరకు వారిని పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు. హైదరాబాద్ శివార్లలోని మొయినాబాద్‌లోని ఒక ఫాంహౌస్‌లో శనివారం రాత్రి 'ఈగల్ టీమ్' పోలీసులు మెరుపు దాడులు చేసి.. డ్రగ్స్ పార్టీని భగ్నం చేసి పలువురిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. కాగా, ఆ ఫాంహౌస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిది కాగా, డ్రగ్స్ పార్టీ కూడా ఆయనే నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈ దాడుల్లో పోలీసులు రోహిత్ రెడ్డితోపాటు మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ కూడా ఉన్నారు. వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా వారిలో ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కానీ, వీరిలో ఎంపీ పుట్టా మహేశ్ సహా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించేశారు. మిగిలిన మరో ఐదుగురికి డ్రగ్స్ టెస్టులో నెగెటివ్ రాగా.. వారిని కూడా విడుదల చేశారు. రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, నమిత్ శర్మలను మాత్రమే రిమాండ్ చేశారు. ఫాంహౌస్ పై దాడులు నిర్వహించిన సమయంలో డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న నమిత్ శర్మ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపాడని, అది లైసెన్స్ డ్ రివాల్వరే కానీ, అతనిది కాదుని పోలీసులు తెలిపారు. రితేశ్ రెడ్డి పేరిట లైసెన్స్ ఉండగా.. కాల్పుల జరపాల్సిందిగా రోహిత్ రెడ్డి చెప్పారని అంటున్నారు. ఈ ఆరోపణలపైనే ఈ ముగ్గురికి రిమాండ్ విధించినట్లు తెలుస్తోంది.

**సెల్ ఫోన్ల ధ్వంసం ఎందుకు?:** మొయినాబాద్ ఫాంహౌస్ పై పోలీసులు దాడి చేసిన సందర్భంగా పైలట్ రోహిత్ రెడ్డి రెండు ఐఫోన్లను ధ్వంసం చేసినట్లు చెబుతున్నారు. విచారణలో భాగంగా ఆ ఫోన్‌లు రోహిత్ రెడ్డి , ఆయన పీఏ శ్రవణ్‌కు చెందినవని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఫోన్‌లలో ఉన్న డేటా, వాట్సాప్ చాట్స్ మరియు డ్రగ్స్ సరఫరాదారుల వివరాలను రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీనికోసం పీఏ శ్రవణ్‌ను పోలీసులు విచారిస్తున్నారు. అతను వెల్లడించే వివరాలు ఈ కేసులో కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, ఈ డ్రగ్స్ వ్యవహారంపై పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ డ్రగ్స్ మాఫియాకు కేంద్రంగా మారిందని ఆరోపించారు. రోహిత్ రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్టు తేలడంపై బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. డ్రగ్స్ అంటే ఏంటో తనకు తెలియదని గతంలో కేటీఆర్ అన్నారని, సభ్య సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తన ఉందని విమర్శించారు దీనిపై బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ స్పందించారు. "మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు కూడా డ్రగ్స్ వాడుతుండటం అత్యంత దురదృష్టకరం. వ్యక్తిగతంగా నేను డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి పూర్తిగా వ్యతిరేకం. మా పార్టీ డ్రగ్స్ వాడకాన్ని తీవ్రంగా ఖండిస్తుంది. డ్రగ్స్ వాడుతున్నా లేదా విక్రయిస్తున్నా, వారి పార్టీతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాల్సిందే. అయితే, ఈ దారుణమైన పరిస్థితిలోకి బీఆర్ఎస్ పార్టీని లాగడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రతి డ్రగ్స్ కేసులోకి నా పేరును అనవసరంగా లాగితే చట్టపరమైన నోటీసులతో సమాధానం చెబుతా" అంటూ ఎక్స్ లో కేటీఆర్ పోస్ట్ చేశారు. అయితే బీఆర్ఎస్ అధిష్టానం తమ పార్టీ నాయకుడైన రోహిత్ రెడ్డిపై ఏమైనా చర్యలు తీసుకుంటుందా అన్నది ఇంకా స్పష్టత లేదు.

## అవమానంతో రగిలిపోతున్న పిఠాపురం వర్మ!

అందుకే పార్టీ హై కమాండ్కు స్పష్టమైన సంకేతాలు పంపుతున్నారు. పార్టీలో ఇక ఉండడం కష్టమేనని.. తప్పులు సరి చేస్తే చేయండి.. లేకుంటే పార్టీలో కొనసాగలేనని సంకేతాలు పంపుతున్నారు. నిన్ననే అధికారిక కార్యక్రమంలో చంద్రబాబుకు అవమానం జరిగిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఫోటో చిన్నది పెట్టడాన్ని సహించుకోలేకపోయారు. విలువ లేని చోట ఉండలేమని.. గౌరవం లేని చోట గడపలేమంటూ సరికొత్త నినాదంతో అధికారిక కార్యక్రమం నుంచి దూరమయ్యారు. అయితే అది పార్టీకి ఒక సంకేతం అని.. పిఠాపురంలో పరిస్థితి దిగజారుతోందని చెప్పడానికేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**బలమైన నాయకుడిగా ముద్ర..:** పిఠాపురంలో బలమైన నాయకుడు వర్మ. 2014లో టిడిపి టికెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. 2019లో జగన్ ప్రభంజనంలో ఓడిపోయారు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం కచ్చితంగా గెలవగలిగే నియోజకవర్గం గా పిఠాపురంలో తీర్చిదిద్దారు. అయితే ఇంతలో పవన్ కళ్యాణ్ ఆ నియోజకవర్గంలో పై ఫోకస్ పెట్టారు. పొత్తులో భాగంగా అడిగేసరికి పవన్ కళ్యాణ్ కు ఇవ్వక తప్పలేదు. అయితే కూటమి గెలిచిన మరుక్షణం నామినేటెడ్ పదవి ఇస్తామని వర్మకు ఆఫర్ చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. వర్మ సైతం సీట్ త్యాగం చేయడమే కాదు పవన్ కళ్యాణ్ విజయం కోసం కృషి చేశారు.

**ఫలితాల తర్వాత మారిన పరిణామాలు..:** అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో పొలిటికల్ సీన్ మారింది. వర్మను సైడ్ చేయడం ప్రారంభించారు. అదే సమయంలో వర్మ కు కూటమి నుంచి ఎటువంటి పదవి దక్కలేదు. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ పదవులు భర్తీ చేసిన సమయంలో మాత్రమే వర్మ పేరు వినిపిస్తోంది. అధికారిక కార్యక్రమాల్లో సైతం వివక్ష కొనసాగుతోంది. పలుమార్లు వర్మ అసహనం వ్యక్తం చేశారు కూడా. అయితే ఈ క్రమంలో జనసేన నుంచి కూడా వర్మ విషయంలో కొన్ని రకాల కామెంట్స్ వినిపిస్తూ వచ్చాయి. అయితే అటు ఓటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతుండడం.. నామినేటెడ్ పదవుల్లో న్యాయం జరగకపోవడం.. ఇటు పార్టీ హై కమాండ్ పట్టించుకోకపోవడంతో వర్మ ఆవేదనతో ఉన్నారు.

# 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జంప్!

(మొదటి పేజీ తరువాయి)

ఓ పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి వచ్చేసారు. ఉన్నది ఇంకా 26 మంది మాత్రమే. మరో పదిమందిని లాగేస్తే గులాబీ పార్టీకి ప్రతిపక్ష హోదా పోతుందన్నది రేవంత్ పంతంగా తెలుస్తోంది. ఆపరేషన్ బీఆర్ఎస్ ప్రారంభించినప్పుడే ఆ పార్టీని ఖతం చేయాలని రేవంత్ గట్టి ప్రయత్నాలు చేశారు. చాలామంది ఎమ్మెల్యేలను ఆకర్షించారు. కానీ గులాబీ పార్టీ పెద్దలు అప్రమత్తమయ్యారు. ఒకవైపు డ్యామేజ్ కంట్రోల్ చేస్తూనే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారించిన స్పీకర్ ఒక వ్యూహం ప్రకారం వారిపై అనర్హత వేటు పిటిషన్లను కొట్టివేశారు. అయితే ఇప్పుడు అనర్హత వేటు భయం పోవడంతో గులాబీ పార్టీ నుంచి మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

**కాంగ్రెస్కు పెరిగిన బలం**




వాస్తవానికి మొన్నటి మున్సిపల్ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉందన్న ప్రచారం నడిచింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అన్నిచోట్ల సత్తా చాటింది. కాంగ్రెస్ పట్ల తెలంగాణ ప్రజలు సానుకూలంగా ఉన్నట్లు స్పష్టమైంది. అందుకే ఇప్పుడు గులాబీ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు ఒక రకమైన కలవరం ప్రారంభమైంది. అందుకే వారంతా పార్టీని వీడడమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ పావులు కదిపితే.. వచ్చే ఎన్నికల్లో టికెట్లకు భరోసా ఇస్తే మాత్రం ఎమ్మెల్యేలు హస్తం గూటికి రావడం ఖాయమని తెలుతోంది.

**బీఆర్ఎస్ కష్టం**

పైగా గులాబీ పార్టీ పరిస్థితి ఏమంత బాగాలేదు. కెసిఆర్ ఫాంహౌస్ దాటి రావడం లేదు.. కేటీఆర్ సైతం ట్వీట్లతో సరిపెడుతున్నారు. కనీసం కవిత దూకుడు ముందు కూడా నిలబడలేక పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ పార్టీ మరింత బలహీన పడటం ఖాయం. అయితే ఈ పరిస్థితిని గమనిస్తున్న గులాబీ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బై చెప్పడమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఓ పదిమంది వరకు ఎమ్మెల్యేలు జంప్ చేస్తే బిఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా మిస్ అయ్యే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డికి కూడా కావాల్సింది అదే. అందుకే శరవేగంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. మొత్తానికైతే తెలంగాణ రాజకీయాల్లో మరోసారి జంపింగ్ మొదలుకానున్నయన్న మాట.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్ బై!

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ నుంచి సానుకూలత రావడంతో పార్టీలో చేరేందుకు సిద్ధపడ్డారని ప్రచారం నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత నేరుగా అయిన గులాబీ పార్టీ కండువా కప్పుకుంటారని కూడా పొలిటికల్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఉగాది తర్వాత ఆయన గులాబీ పార్టీలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.

**ఆరుసార్లు శాసనసభ్యుడిగా..**

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించారు జీవన్ రెడ్డి. జగిత్యాల నుంచి ఆరుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తనకు గౌరవం ఇవ్వకపోవడంపై ఆవేదనతో ఉన్నారు. ముఖ్యంగా తన ప్రత్యర్థులైన ఎమ్మెల్యే సంజయ్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడంపై ఆయన ఆవేదనతో ఉన్నారు. ఆయన చేసిన అభ్యంతరాలను కనీస పరిగణలోకి తీసుకోలేదు కాంగ్రెస్ నాయకత్వం. అందుకే గౌరవం లేని చోట తాను ఉండలేనని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని బాహటంగా ప్రకటించారు. అయితే కొద్ది రోజులుగా కేసీఆర్ తో పాటు కేటీఆర్ కు టచ్ లోకి వెళ్ళినట్లు ప్రచారం ఉంది. గులాబీ పార్టీలో చేరితే సముచిత స్థానం కల్పిస్తామని.. రాజకీయంగా ప్రాధాన్యం ఇస్తామని వారు భరోసా ఇవ్వడంతో అటువైపుగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తే నాలుగు దశాబ్దాల అనుబంధానికి తెరపడినట్టే.

**టిడిపి ద్వారా ఎంట్రీ..**

జీవన్ రెడ్డి సీనియర్ మోస్ట్ లీడర్. 1983లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జగిత్యాల నుంచి పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే నాదేండ్ల మనోహర్ ఎపిసోడ్ నేపథ్యంలో 1985లో ఎన్నికలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఎన్టీఆర్ తో విభేదించి జీవన్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. 1994లో మళ్లీ ఓడిపోయారు. అయితే 1996లో జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ గెలిచారు. 2004లో గెలవడంతో రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో అమాత్య పదవి దక్కించుకున్నారు. 2009లో కరీంనగర్ లోక్సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో మళ్లీ గెలిచారు జగిత్యాల నియోజకవర్గం నుంచి గెలిచారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. అటు తరువాత పట్టభద్రుల ఎమ్మెల్సీగా



కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి గెలిచిన సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకోవడంపై అభ్యంతరం తెలిపారు. అయితే ఆయనను చేర్చుకోవడమే కాదు జీవన్ రెడ్డి కంటే ప్రాధాన్యం ఇవ్వడాన్ని తట్టుకోలేకపోయారు.

**గత కొద్దిరోజులుగా మనస్థాపంతో..**

గత కొంతకాలంగా తీవ్ర మనస్తాపంతో ఉన్నారు జీవన్ రెడ్డి. అందుకే మొన్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆయన ప్రచారం చేయలేదు. తనకున్న సోషల్ మీడియా ఖాతాల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తును కూడా తొలగించారు. కేటీఆర్ తో సమావేశం అయ్యారు. కీలకమైన డిమాండ్స్ ను పెట్టారు. అందుకు ఆయన అంగీకరించి కేసీఆర్ తో భేటీ అయ్యేలా చూసారు. అందుకే ఇంత చెరిగాక కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం కష్టమని భావిస్తున్నారు జీవన్ రెడ్డి. అందుకే ఈనెల 20 తర్వాత బీఆర్ఎస్ లో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఒక విధంగా ఇది కాంగ్రెస్ పార్టీకి షాకింగ్ పరిణామమే.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు జీవన్ రెడ్డి. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అంటే ముందుగా గుర్తొచ్చే పేరు ఆయనదే. అయితే ముక్కు సూటితనంతో రాజకీయంగా ఎన్నో రకాల ఇబ్బందులు తెచ్చుకున్నారు. వాస్తవానికి ఇప్పుడున్న సీనియర్లలో కమిట్మెంట్ ఉన్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పని ఆయనకు మంత్రి పదవి దక్కలేదు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత. అప్పటినుంచి మనస్తాపంతో ఉన్నారు. మరోవైపు అతడి ప్రత్యర్థిని తీసుకొచ్చి ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనిని ఎంత మాత్రం సహించుకోలేకపోయారు జీవన్ రెడ్డి. అందుకే నాలుగు దశాబ్దాల అనుబంధం ఉన్న కాంగ్రెస్ పార్టీతో తెగ తెంపులు చేసుకునేందుకు సిద్ధపడ్డారు.

# నాగబాబుకు ఒక నియోజకవర్గం!

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అదే మాదిరిగా ఆయన సోదరుడు ఎమ్మెల్సీ నాగబాబు సైతం ఉత్తరాంధ్ర పై ఫుల్ ఫోకస్ పెట్టారు. వచ్చే ఎన్నికల్లో ఆయన శ్రీకాకుళం జిల్లా నుంచి పోటీ చేస్తారని ప్రచారం నడుస్తోంది. అందుకు తగ్గట్టుగానే ఆయన చర్యలు ఉన్నాయి. తరచు ఎచ్చెర్ల నియోజకవర్గం లో ఆయన పర్యటన చేస్తున్నారు. 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎచ్చెర్ల నియోజకవర్గం లోని నిర్వహించారు నాగబాబు. తద్వారా వచ్చే ఎన్నికల్లో ఆయన ఎచ్చెర్ల నుంచి బరిలోకి దిగుతారని సంకేతాలు పంపించగలిగారు.

**నియోజకవర్గ దత్తత..:** ప్రస్తుతం జనసేనలో ఎమ్మెల్సీగా ఉన్నారు నాగబాబు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. దీంతో ఆ ముచ్చట కూడా తీరనుంది. అయితే ఎమ్మెల్సీగా ఉన్న నేతలు ఏదో ఒక నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాల్సి ఉంటుంది. అలా ఆయన ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధికార యంత్రాంగానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక ఆదేశాలు వెళ్లినట్లు కూడా ప్రచారం నడుస్తోంది. అధికారిక ఎమ్మెల్యేతో సమానంగా ఆయనకు ప్రోటోకాల్ ప్రకారంగా ఆహ్వానాలు అందించాల్సి ఉంటుందని కూడా రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసినట్లు టాక్ నడుస్తోంది. ప్రస్తుతం ఎచ్చర్ల నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నాగబాబు సమక్షంలో జనసేనలో పెద్ద ఎత్తున చేరికలు కూడా జరుగుతున్నాయి. దీంతో ఇప్పటివరకు జరుగుతున్న ప్రచారం నిజమేనని తెలుస్తోంది. నాగబాబు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరగడంతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూరింది.

**బిజెపి అభ్యర్థి గెలుపు..:** మొన్నటి ఎన్నికల్లో ఎచ్చెర్ల నుంచి కూటమి అభ్యర్థిగా బిజెపికి చెందిన నడుకుదుటి ఈశ్వరరావు గెలిచారు. ఇది తెలుగుదేశం పార్టీకి బలమైన నియోజకవర్గం. 2004 వరకు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం. ఐదుసార్లు సీనియర్ నాయకురాలు ప్రతిభా భారతి నియోజకవర్గం నుంచి గెలిచారు. 2009 నుంచి కళా వెంకట్రావు ఇక్కడ పోటీ చేస్తూ వచ్చారు. అయితే 2024 ఎన్నికల్లో అనూహ్యంగా కళా వెంకట్రావు విజయనగరం జిల్లా చీపురుపల్లి కి షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ నుంచి బిజెపికి ఛాన్స్ ఇవ్వడంతో ఈశ్వరరావు పోటీ చేసి గెలిచారు. ఆయన చక్కటి సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మెగా బ్రదర్ నాగబాబు ఈ నియోజకవర్గపై దృష్టి పెట్టడం మాత్రం హాట్ టాపిక్ గా మారింది.

**తూర్పు కాపు అధికం..:** తూర్పు కాపు సామాజిక వర్గం ఈ నియోజకవర్గంలో అధికం. ఈ పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యమిస్తూ వచ్చింది. అయితే ఈసారి కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఈశ్వరరావు గెలిచారు. నాగబాబు ఈ నియోజకవర్గంలో దృష్టి పెట్టడానికి ప్రధాన కారణం తూర్పుకాపులు. వచ్చే ఎన్నికల్లో నాగబాబు కూటమి అభ్యర్థిగా బరిలో దిగితే సునాయాసంగా విజయం సాధిస్తారన్న విశ్లేషణలు ఉన్నాయి. అందుకే ఇక్కడ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## డ్రగ్స్‌కు పూర్తిగా వ్యతిరేకం

హైదరాబాద్: మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడకానికి పాల్పడటం దురదృష్టకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి డ్రగ్స్ కేసులోకి తన పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తానని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'డ్రగ్స్, ఇతర అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం. మా పార్టీ బీఆర్ఎస్ డ్రగ్స్ వాడకాన్ని, చట్టవిరుద్ధ కార్యకలాపాలను తీవ్రంగా ఖండిస్తుంది. డ్రగ్స్ వాడుతున్న వారు లేదా విక్రయిస్తున్న వారు (పెడ్లర్లు), వారి రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించబడాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం మా పార్టీ బీఆర్ఎస్‌ను ఇందులోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నా.

# వివేకానంద హత్య కేసు మిస్టరీకి ఏడేళ్లు!

(మొదటి పేజీ తరువాయి)

ఒక సాధారణ హత్య కేసును గంటల వ్యవధిలోనే చేధిస్తున్నారు. అటువంటిది దేశంలోనే అతిపెద్ద కేసు ఇది. కానీ ఛేదించలేకపోతున్నారు. నిందితులను శిక్షించలేకపోతున్నారు. తాజాగా సిబిఐ కూడా తాము ఏమి చేయలేమని .. ఇంతటితో విచారణ ముగిసింది అన్నట్టు చేతులెత్తేసింది. కొత్తగా ఎవరిని దర్యాప్తు చేయలేమని.. అందుకు తగ్గట్టు ఆధారాలు లేవని కూడా స్పష్టం చేసింది. ఇక ఈ కేసు క్లోజ్ అయినట్టే.

**ఏడేళ్ల కిందట ఘటన..**

2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి. సరిగ్గా సార్వత్రిక ఎన్నికల సమయం అది. తొలుత గుండెపోటుగా వార్తలు వచ్చాయి. కానీ దారుణ హత్య చేసినట్లు బయటపడింది. అయితే దీనిని రాజకీయ హత్యగా చిత్రీకరించారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలంతా ఇది హత్యగానే పేర్కొన్నారు.. అప్పట్లో ఎన్నికలు కావడంతో ఈ అంశం ఒక కుదుపు కుదిపేసింది. రాజకీయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సైతం అడ్వాంటేజ్ గా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా పతాక శీర్షికన కథనాలు రాసింది. నారా సుర రక్త చరిత్ర అంటూ రాసిన కథనాలు అప్పట్లో విపరీతంగా వైరల్ అయ్యాయి. అప్పటి టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాగ్రహం వ్యక్తం కావడానికి కారణమయ్యాయి. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం సిఐడి దర్యాప్తునకు ఆదేశించింది. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం సిబిఐ దర్యాప్తు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసు వేగవంతం అవుతుందని అంతా భావించారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసు విచారణ నుంచి సిబిఐ ను తప్పించాలని చూశారు. కానీ ఈ ప్రయత్నాన్ని వివేకానంద రెడ్డి కుమార్తె సునీత అడ్డుకున్నారు. న్యాయ పోరాటం చేసి సిబిఐ దర్యాప్తు కొనసాగేలా ఆదేశాలు తెచ్చుకున్నారు. అప్పుడు అర్థమయింది ఈ కేసులో రాజకీయ ప్రత్యర్థుల కంటే... రాజకీయ పెత్తనం కోసం సొంత కుటుంబ సభ్యులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారన్న ఆరోపణలు బయటకు వచ్చాయి.

**కుమార్తె న్యాయ పోరాటం**

వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత న్యాయపోరాటం చేస్తున్నారు. కానీ ఈ కేసులో ఆధారాలు లభించలేదు. ఆధారాలతో పాటు సాక్షాలను చెరిపేసారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటివరకు నమోదైన కేసులు, నిందితులతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు కాకుండా.. అసలు సూత్రధారులు, పాత్ర దారులు ఉన్నట్లు సునీత చెబుతున్నారు. వారిపై విచారణ చేపట్టాల్సిందేనని కోరుతూ వచ్చారు. కానీ విచారణ ముందుకెళ్లే ఛాన్స్ కనిపించడం లేదు. మధ్యలో ఐదేళ్లపాటు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆ సమయంలో ఆధారాలతో పాటు సాక్షాలను చెరిపేసారన్న ఆరోపణలు ఉన్నాయి. సునీత అనుమానిస్తున్న వ్యక్తుల పాత్ర, వాటికి సంబంధించిన ఆధారాలు, ఆనవాళ్లు సిబిఐ కి దొరకడం లేదు. దీంతో తాము లోతైన దర్యాప్తు చేశామని.. కానీ వారు దొరకడం లేదని సిబిఐ చెబుతోంది.

**అనేక రకాల అనుమానాలు..**

ఒక హత్య జరిగితే వెంటనే దానికి కారణాలను, నిందితులను ఎక్కడున్నా పట్టుకునే దర్యాప్తు అధికారులు వివేకానంద రెడ్డి హత్య కేసులో మిస్టరీని ఎందుకు చేదించలేకపోతున్నారు అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. నిజానికి ఆధారాలు ఉన్నా.. ఏమాత్రం సాంకేతికమైన చిన్న క్లూ లభించినా అధికారులు వదిలిపెట్టి ప్రశ్న ఉండదు. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో మాత్రం అలా జరగలేదు. సొంతమనుసులు పాలకులుగా ఉన్నారు. సొంత మనుషులే ఇందులో ఇన్వాల్వ్ అయ్యారు. అయినా సరే ఈ కేసు ఒక కొలిక్కి రావడం లేదు. సొంత కుమార్తె వ్యక్తం చేస్తున్న అనుమానాలను నివృత్తి చేయడం లేదు. దీంతో దర్యాప్తు సంస్థలపై కూడా ప్రజలకు దురాభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంది. అటువంటి వారికే న్యాయం జరగకపోతే.. సామాన్యుల పరిస్థితి ఏంటనే ప్రశ్న ఉద్భవించక మానదు. వివేకానంద రెడ్డి ది సహజ మరణం కాదు. కానీ అందుకు గల కారణాలు ఇప్పటివరకు తెలియకపోవడం మాత్రం నిజంగా దురదృష్టకరమే.



# పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్

## అభివృద్ధి గల గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆదివారం చిన్నకపర్తి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సంక్షేమం మరియు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.

**కార్మికులే గ్రామ ప్రగతికి వెన్నెముక:** ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని కొనియాడారు. "మేము కోరుకున్న ఆదర్శ గ్రామ పంచాయతీ దిశగా అడుగులు వేస్తున్నాము, ఇందులో కార్మికులది కీలక పాత్ర" అని ఆయన పేర్కొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. వారికి నిత్యావసర వస్తువులైన సబ్బులు, కొబ్బరి నూనె, షాంపులను పంపిణీ చేశారు.

**మన ఊరు - మన పరిశుభ్రత:** గ్రామంలోని ప్రతి ఇల్లు, ప్రతి వీధి అద్దంలా మెరవాలని సర్పంచ్ ఆకాంక్షించారు. "వీధుల్లో ఎక్కడా చెత్తాచెదారం ఉండకూడదు. పరిశుభ్రత అనేది కేవలం కార్మికుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి గ్రామస్థుడి బాధ్యత. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పాకాల నర్సింహా, ఇరమళ్ళ దయాకర్, రొండి నర్సింహా, పెర్కా నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నందిపాటి మహేష్, ఆశా వర్కర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు

**సశీస్థాన్ నారాయణపూరశీ,మార్చి 15(క్రైమ్ మిర్రర్):** బహుజన రాజ్య స్థాపన కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన స్వర్గీయ మాన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి సందర్భంగా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో, బహుజన నాయకులు ఏర్పుల సాయి కుమార్, న్యాయ విద్యార్థి ఉప్పల పెల్లి బాలు, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూటికి ఎనభై శాతం ఉన్నటువంటి బహుజనులు ఏకమైతే బహుజన రాజ్యం వస్తుందని, మనువాదుల మెడలు వంచడానికి, నీలి జెండా బట్టి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో, నాలుగుసార్లు మహిళను, ముఖ్యమంత్రి చేసిన ఘనత, మహనీయుడు కాన్షిరం ని వారన్నారు. రానున్నది బహుజన రాజ్యంలో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, అంతా ఏకమై బహుజన రాజ్యంలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా రవినాయక్

### నల్లగొండలో జరిగిన 13వ జిల్లా మహాసభల్లో ఎన్నిక



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 15 :** నల్లగొండలో ఈ నెల 14న నిర్వహించిన సీఐటీయూ జిల్లా 13వ మహాసభల్లో జిల్లా సహాయ కార్యదర్శిగా రవినాయక్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. కార్మికులను ఐక్యంగా సమీకరించి సమరశీల పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఆరెగూడెంలో పారిశుద్ధ కార్మికులకు సన్మానం నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం భాగంగా సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి నాలుగో వార్డు సభ్యురాలు గడియారం బహుమతిగా అందజేశారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాపిడి అనిత అశోక్, లడే అనిత శ్రీనివాస్, నందిపాటి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, ఆశా వర్కర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :** పిట్లం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పిట్లం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్మికులకు బిపి,షుగర్,ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. రాంపూర్ (కలన్) గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గుంట అనిత-హన్మాన్లు,పాలకవర్గ సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుంట అనిత-హన్మాన్లు మాట్లాడుతూ.... పంచాయతీ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికుల పాత్ర కీలకమని,వారు అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్,పాలకవర్గ సభ్యులు,ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## గోల్ తండా మాజీ సర్పంచ్ బానోత్ పంతులు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** తిరుమలాయపాలెం మండలం గోల్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బానోత్ పంతులు నాయక్ 13.03.2026న గుండెపోటుతో అకాలమరణం చెందగా, వారి కుటుంబాన్ని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంతులు నాయక్ మరణం తిరుమలాయపాలెం మండలానికి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, గోల్ తండా ఉపసర్పంచ్ చందు షేక్, ఏలువారి గూడెం మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి, సుద్ధవాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి, పిండిప్రోలు ఉపసర్పంచ్ చామకూరి రాజు, పార్టీ సీనియర్ నాయకులు బోడమంచా నాయక్, రామ్మోహన్ రెడ్డి, ధరావత్ శంకర్ నాయక్, సయ్యద్ జాఫర్, మోహన్, రవి, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటించిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్-16, నాదర్‌గుల్ డివిజన్-57 పరిధిలోని వివిధ కాలనీల్లో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలను స్వయంగా పరిశీలించి, అధికారులతో సమన్వయం చేస్తూ త్వరితగతిన పరిష్కార మార్గాలను అన్వేషించారు. ముఖ్యంగా నాదర్‌గుల్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మరియు మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## మర్యాదపూర్వకంగా కేంద్రమంత్రిని కలిసిన కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బిజెపి రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనర్ గా నియమించిన సందర్భాన్ని పురస్కరించుకుని కోలను శంకర్ రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి కేంద్ర బొగ్గు, మైనింగ్ శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి పదవి రావడానికి సహకరించి నందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కోపరేటివ్ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు ఇప్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డా కే లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు రాజ్ బూపాల్ గౌడ్, ఇతర రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



# గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది చేసిన సేవలను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో వారు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేయడానికి పంచాయతీ సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయడం అభినందనీయం అని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఇలాగే కృషి చేయాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి సన్మానం చేయడం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి మచ్చేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ మరియు పంచాయతీ సభ్యులు అందరూ సహకరిస్తూ ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ చేరవేయడానికి పంచాయతీ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం గ్రామంలో మంచి స్ఫూర్తిని కలిగించి, గ్రామాభివృద్ధి పట్ల అందరిలో మరింత ఉత్సాహాన్ని పెంచింది. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు,పంచాయతీ సిబ్బంది కలిసి పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 గురువారం 16-3-2026

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక
# 99 రోజుల కార్యచరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుత్తి చెన్నయ్య మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు గ్రామస్థులతో సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులకూ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గుత్తి శ్రీహరి, రోటికాడి రవి మద్దూరి రాములు గ్రామ పంచాయతీ కారోబార్ గుత్తి సత్తయ్య, గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెనక్కి నేట్టబడుతున్నామా



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 15(క్రైమ్ మిర్రర్):** వెనక్కి వెళ్తున్నామా ముందుకు వెళుతున్నామా మళ్లీ తిరిగి తిరిగి వెనకటికే వెళుతున్నామా కాలచక్రం తిరుగుతున్నట్టుగా ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ప్రభావం ఇంతలా సంక్షోభం ఏర్పడుతుందని ఊహించని పరిణామమే ఇప్పటికే వంట గ్యాసు, డిజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్నింటి పేద బతుకులను బుగ్గి చేస్తుంటే ఇప్పుడు మరింత అందనంత దూరంలో తిష్ట వేసి కూర్చోనేలాగా ఉంది పరిస్థితి ఇప్పటికే సామాన్యుడి నడ్డి విరిగి గుదిబండల మారి బంగారానికి రెక్కలొచ్చి సామాన్యుడు కొనకుండా చేస్తే నిత్యవసర సరుకుల ధరలు ఉట్టిమీద కూర్చుంటే ఎడ్ల బతికేది ఎట్లా సంసారసాగరం ఈదేది ఇప్పటికే కల్తీ వ్యవస్థలో అవస్థలు పడుతున్నాము నీ రంగు వేరు నా రంగు వేరు అని రంగుల కుంపటిలో అగ్గి రాజేస్తున్నాము ప్రగతి పథంలో ఇంకా అభివృద్ధి చెందుతున్నట్టుగా కనిపిస్తున్నాము యుద్ధం ఏదైనా బలి అయ్యేది సామాన్య ప్రజలే రాజకీయ కుట్ర ఏదైనా బలి అయ్యేది పేద ప్రజలే బాలు కత్తుల .

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డు లో చోటు సాధించిన శీలం వెంకటలక్ష్మి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన సామాజిక కార్యకర్త గండికోట వెంకటలక్ష్మి తెలుగు బుక్ రికార్డులో చోటు దక్కించుకుంది. సనాతన ధర్మ ప్రచారం. ఆధ్యాత్మిక బోధన మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో విశేష కృషి చేశాడు. శ్రీ బాలా పరివారం ఆధ్వర్యంలో సౌందర్యలహారి లలితా హస్రనామం విష్ణు సహస్రనామం. లక్ష్మి సహస్రనామం, తిరుప్పావై వంటి గ్రంధాల బోధన ను ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా విస్తుతంగా నిర్వహించారు. దేవాలయంలో నిత్యపారాయణ కార్యక్రమాలు నిర్వహించటం అలాగే మహిళా సాధికారత మరియు పేద విద్యార్థుల



విద్యకు ప్రోత్సాహం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు వారి విశిష్ట ఆధ్యాత్మిక సేవలను పరస్కరించుకుని తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అధ్యాత్వం విభాగంలో అధికారికంగా నమోదు చేసినట్లు తెలిపారు, గుర్తింపు సత్రం. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు వారి విశిష్ట ఆధ్యాత్మిక సేవలను పురష్కరించుకుని తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ఆధ్యాత్మిక విభాగంలో అధికారికంగా నమోదు చేసినట్లు తెలిపారు. గుర్తింపు పత్రం.. షీల్డ్ ను తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి మధుసూధన్ రాజు అందించారు. ఈ సందర్భంగా ఆమె ను మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంటూరు దయాకర్రెడ్డి తో పాటు పలువురు అభినందించారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డు అందుకున్న మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్



**కూకట్ పల్లి, మార్చి 15 (క్రైమ్ మిర్రర్) :** డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ నేషనల్ అవార్డు 2025 సంవత్సరంకు గాను మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంపిక అయ్యారు. అందులో భాగంగానే తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. రాగల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జీవన్ రామ్ నేషనల్ అవార్డు నన్ను రికమెండ్ చేసిన మహా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# నమ్మించి వంచించింది.. ఆశ్రయమిచ్చిన ఇంటికే కన్నం..

## 24 గంటల్లోనే నిందితులను పట్టుకున్న బాలానగర్ పోలీసులు

**బాలానగర్, మార్చి 15 (క్రైమ్ మిర్రర్) :** అయ్యో పాపం" అని ఆశ్రయమిస్తే.. అదను చూసి ఆ ఇంటికే కన్నం వేసిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. నమ్మిన వారిని మత్తులో ముంచి, లక్షల విలువైన సొత్తుతో ఉడాయించిన కేటుగాళ్లను పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఆదర్శ్ నగర్ నివాసితురాలు యర్రమిల్లి హిమ బిందు వద్దకు ఆమె దూరపు బంధువైన చేరకుపల్లి లక్ష్మి సర్వాణి (35) కొద్దిరోజుల క్రితం వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని చెప్పడంతో మానవత్వంతో హిమ బిందు ఆమెకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించారు. అయితే, ఈ ఆదరణను ఆసరాగా చేసుకున్న లక్ష్మి సర్వాణి.. ఇంటిని దోచుకోవాలని పథకం పన్నింది. మార్చి 13న ఇంట్లో వారు అప్రమత్తంగా లేని సమయంలో వారికి మత్తు పదార్థం ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసింది. అనంతరం తన అనుచరులైన పర్వతం కిరణ్ కుమార్ (30), కొనపర్తి యశ్వంత్ (19), భారడి దిలీప్ (23), శివ సహాయంతో ఇంట్లోని విలువైన బంగారు, వెండి ఆభరణాలను దోచుకుని పరారైంది. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి



దిగిన బాలానగర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక ఆధారాలను (సీసీటీవీ, సెల్ టవర్ డేటా) విశ్లేషించారు. నిందితులు తప్పించుకునే లోపే శనివారం వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన సూత్రధారి లక్ష్మి సర్వాణితో పాటు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా, శివ అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. నిందితుల వద్ద నుండి పోలీసులు భారీగా రికవరీ చేశారు. మొత్తం విలువ సుమారు రూ. 15.50 లక్షలుగా తెలిపారు. అందులో బంగారం: 30 తులాలు, వెండి: 2.3 కిలోలు, 4 సెల్ ఫోన్లు ఉన్నాయి. కేసు నమోదైన 24 గంటల వ్యవధిలోనే దొంగలను పట్టుకుని, సొత్తును స్వాధీనం చేసుకున్న బాలానగర్ సీఐ నర్సింహా రాజు, క్రైమ్ బృందాన్ని ఏసీపీ నరేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిబ్బందికి నగదు పురస్కారాలను అందజేశారు.

# వైద్యరంగంలో మరో విప్లవాత్మక మార్పు...
## రోగి నిలబడి ఉండగానే ఎంఆర్ఐ స్కాన్ పరీక్ష
### ఎసోట్ జీ-స్కాన్, ఓపెన్ వెయిట్ బేరింగ్, ఎంఆర్ఐ యంత్రాన్ని ప్రారంభించిన బండి రమేష్







**కూకట్ పల్లి, మార్చి 15 (క్రైమ్ మిర్రర్) :** వైద్య రంగంలో మరో విప్లవాత్మక సాంకేతికత భాగ్యనగరానికి అందుబాటులోకి వచ్చింది. కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ లో మల్లికా ఆసుపత్రిలో తెలంగాణలోనే మొట్టమొదటి ఎసోట్ జీ-స్కాన్, ఓపెన్ వెయిట్ బేరింగ్, ఎంఆర్ఐ యంత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రారంభించారు. సాధారణ ఎంఆర్ఐ యంత్రాల్లో కేవలం పడుకున్న స్థితిలోనే పరీక్ష చేస్తారు. కానీ ఈ కొత్త సాంకేతికతతో రోగి నిలబడి ఉన్నప్పుడు వెన్నెముక, కీళ్లపై పడే బరువును బట్టి సమస్యను ఖచ్చితంగా గుర్తించవచ్చు. ప్రముఖ వెన్నెముక శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ జె. నరేష్ బాబు నేతృత్వంలోని మల్లికా ఆసుపత్రి, ఈ అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా వెన్నెముక, కండరాల సంబంధిత చికిత్సలో కొత్త మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా. రంగనాథ్, డా. రాధిక తదితరులు పాల్గొన్నారు.


# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్, మార్చ్ 15, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొదుగాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆదివారం బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, ఎదుర్కోళ్ళు నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవమును నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం రథోత్సవం, రాత్రి మంత్రపుష్పం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,



ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలక రాజునాగరాజు,సహాయ కార్యదర్శి ఉష్కాగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,సంస్కృతిక కార్యదర్శులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శ్రీశైలం,ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్క జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు,ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి, గౌరవ సలహ దారులు చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్తా,గుజ్జల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు,ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వల్లభి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శ్వేత మృతికి

# కారకులైన వారిని డిస్మిస్ చేయాలి

దోషులపై హత్య కేసును నమోదు చేయాలి.

వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల జిల్లా నేతల డిమాండ్.

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చూరి ముందు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ధర్నా.

స్పందించిన ట్రైబల్ వెల్ఫర్ డి.డి. విజయలక్ష్మీ ఘటన స్థలానికి చేరుకున్న డి.డి.

బాధ్యులపై చర్యలు తీసుకొని,విద్యారిని తల్లికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం హామీ

కుటుంబానికి తక్షణ సాయం లక్ష యాభై వేలు,శాఖ తరుపున మిగిలిన సాయం చేస్తా...-డి.డి హామీ.



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా వల్లభి ఆశ్రమ పాఠశాలలో వర్కర్, హెడ్మాస్టర్ వేధింపులు తట్టుకోలేక 9వ తరగతి విద్యార్థి శ్వేత ఆత్మహత్యకి పాల్పడింది చికిత్స పొందుతూ హాస్పిటల్ లో మరణించింది . మరణించిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలనీ,వెంటనే ఏ టి డి ఓ నీ,వల్లబి ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ ను, వర్కర్ లను సస్పెండ్ చేయాలనీ, శ్వేత కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇచ్చి,వల్ల అమ్మకు ఉద్యోగం ఇవ్వాలనీ ఏ.ఐ.ఎస్.ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల.రామకృష్ణ,ఏ. ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకులు చింతల.రమేష్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,పి.డి. యఎస్.యు జిల్లా అధ్యక్షుడు మస్తాన్, ఐసా జిల్లా కార్యదర్శి అశోక్,జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు సురేష్,యు ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి సాగర్,డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మధు లు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ మార్చూరి ముందు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ధర్నాకు స్పందించిన ట్రైబల్ వెల్ఫర్ డి.డి. విజయలక్ష్మీ గారు ఘటన స్థలానికి చేరుకొని మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తీసుకొని,విద్యారిని తల్లికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం హామీ,కుటుంబానికి తక్షణ సాయం లక్ష యాభై వేలు,శాఖ తరుపున మిగిలిన సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరపాలని...ఆ బాలిక మృతికి కారణమైన హెడ్మాస్టర్ ను, వర్కర్ ను డిస్మిస్ చేసి,హత్యాయత్నం కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల జిల్లా నాయకులు,విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మందుల సత్యం

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల పరిధిలోని ఉకోండి గ్రామానికి చెందిన ,బి ఆర్ ఎస్ నాయకులు మేడి చంద్రస్వామి కుమార్తె వివాహానికి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం హాజరు అయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నల్లగొండ అంజి,బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## ఏదులాపురంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ 13వ వార్డులో మజీద్ -ఏ-మదీనా కమిటీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు సోదరీమణులకు రంజాన్ పండుగ తోఫా పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు 13 వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి వెంకటనారాయణ 8 వార్డ్ కౌన్సిలర్ సుశీల తనయుడు సంగాని వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మెండెం వెంకటేష్ యాదవ్ పాలేరు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఇన్చార్జ్ షేక్ నజీరుద్దీన్ మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ మోయిన్ 13వ వార్డు రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు షేక్ జాఫర్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి జానీ ఖాన్ పఠాన్ వార్డు షేక్ జాఫర్ పఠాన్ జానీ ఖాన్ షేక్ యాసిన్ షేక్ అబ్దుల్ జబ్బర్ షేక్ మౌలాలి షేక్ జానీ మియా మొహమ్మద్ అప్సర్ మొహమ్మద్ మోయిన్ షేక్ మస్తాన్ ఎండి వాజిద్ కాశ బోయిన శ్రీనివాసరావు సోమ సత్యనారాయణ గంగిశెట్టి కొండల్ మువ్వా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరామ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

## మిర్యాలగూడలో విగ్రహానికి నివాళులు



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 25:** దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత కాన్షీరామ్ అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణతో కలిసి ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్‌పల్లి--అద్దంకి రాష్ట్ర రహదారి పై జంక్షన్ వద్ద కాన్షీరామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్షీరామ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల నుండి స్ఫూర్తి పొంది సమాజంలో మార్పు కోసం ఉద్యమించారని తెలిపారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీల సంక్షేమం కోసం 1984లో బహుజన సమాజ్ పార్టీని స్థాపించి “ఓటు మనది -- సీటు మనది” అనే నినాదంతో రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారన్నారు.సామాజిక న్యాయం మాత్రమే కాకుండా సామాజిక పరివర్తన అవసరమని ఆయన నమ్మారని చెప్పారు. పాలకులు మారితేనే సమాజంలో మార్పు సాధ్యమని బోధించారని తెలిపారు. అణగారిన వర్గాలను ఏకం చేసి ఉత్తరప్రదేశ్‌లో బహుజన ప్రభుత్వాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.జీవితాంతం వివాహం చేసుకోకుండా స్వార్థం లేకుండా బహుజనుల ఆత్మగౌరవం కోసం కృషి చేసిన మహనీయుడిగా ఆయనను స్మరించుకున్నారు. కాన్షీరామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ సమానత్వం, గౌరవం కోసం పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, సామాజిక కార్యకర్త డాక్టర్ జె.రాజు, కౌన్సిలర్ ఎ. అశోక్ నాయక్, బిసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారం శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, బిసి జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, నాగేష్, వైహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, డిఎస్పి నాయకులు తరి ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్ ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**

## తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం పెన్షన్ వెంటనే ఇవ్వాలి

ఉద్యమకారుల కమిటీలో అధికార పార్టీ నాయకులకు అవకాశం ఇవ్వకూడదు



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులను గుర్తించి వారికే పెన్షన్ ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీలో కేవలం ఉద్యమకారులకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జి కుమార్ స్వామి తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు ప్రభుత్వాన్ని కోరారు. నిన్నఖమ్మం లో శ్రీధర్ లాడ్జిలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం భట్టు రాజేందర్ జిల్లా కన్వీనర్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులకు కాకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ప్రొఫెసర్ కోదండరాం ప్రొఫెసర్ హరగోపాల్ వంటి వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఖమ్మం బోధన్ భూముల కూల్చివేతల్లో బాధితులకు కాకుండా 40% ప్లాట్లు అర్హత లేని వారికీ ఇచ్చారని నిజమైన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఖమ్మం జిల్లా చైర్మన్ పాలకుర్తి కృష్ణ ములక సురేష్ సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ సీనియర్ ఉద్యమకారుడు ప్రభాకర్ చారి హాజరై ప్రసంగించారు.

## ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ చే పలు కాలనీలలో రంజాన్ తోఫా పంపిణీ...



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయి జ్యోతి నగర్ కాలనీ, ఎం.ఎ నగర్ కాలనీ, స్టాలిన్ నగర్ కాలనీ, మక్త మహబూబ్ పెట్ విలేజ్ లో గల మసీదుల వద్ద జరిగిన రంజాన్ తోఫా కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ, పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హైదర్నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ శ్రీ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ లతో పాటు మియాపూర్ డివిజన్ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొన్నారు.

# జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

## యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి .. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



**యాదాద్రి జిల్లా, మార్చి 15,క్రైమ్ మిర్రర్:** 2027 జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి ఎంతో కీలకం అని,అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లాలో జనాభా గణన--2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి ఆదివారం కలెక్టర్ సమావేశ మందిరం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ... ప్రభుత్వం సూచించిన నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణనచేయాలన్నారు. జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు.జనన గణన 1872 లో మొదటి పాపులేషన్ సెన్సస్ చేయడం జరిగిందని అప్పుడు జరిగిన సెన్సెస్ గురించి ఆన్లైన్ వెబ్ లోకి వెళ్లి చూసి అవగాహన చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నిబంధనలను ఎలా పాటిస్తారో సెన్సెస్ 2027 కూడా అదే నిబద్ధతో నిబంధనల ప్రకారం అధికారులు పని చేయాలన్నారు. సెన్సెస్ ఆపరేషన్ రెండు విడతలుగా ఉంటుందని దాంట్లో ముఖ్యపాత్ర చార్జ్ అధికారులదేనని అన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని,మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే విధంగా సెన్సస్ డిజిటల్ గా మారిపోయిందని క్రియేషన్స్ చేసుకోవడం చాలా సులభకరంగా ఉంటుందని, ఎవరి మొబైల్ ఫోన్లో వారే సొంతంగా అప్లికేషన్లు డౌన్లోడ్ చేసుకొని సర్వే చేయవచ్చని అన్నారు.ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్ట చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు.మూడు రోజులలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ ఆర్డీవోలు కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి మరియు జిల్లా సెన్సెస్ అధికారి వెంకటరమణ , మున్సిపల్ కమీషనర్ లు,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





## కిస్మత్‌పూర్ డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని వినతి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. మాజీ వార్డు సభ్యులు ఎం.వాసవినవీన్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్ గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో కనీస వసతి లేకుండా గత రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు సబితాఇంద్రారెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలను కలిసి విన్నవించారు. మహిళలు, పిల్లలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్, యుజిడి, వాటర్ ఫెసిడిలిటీ, సీసీ రోడ్డులు ఏర్పాటు చేయిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు కిరణ్‌గౌడ్, రాముచారి, ధశరథ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే అత్యంత కీలకం

### మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, మార్చి 15, క్రైమ్ మిర్రర్:** ఆత్మ రక్షణ కరాటే అత్యంత కీలకమైనదని, ఇది శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని టైగర్ కుంగ్ - ఫూ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ కండక్టింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ హాజరై వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడలో రాణించాలని సూచించారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. శిక్షకులను ఆమె అభినందించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ... బెల్ట్ కండక్టింగ్ టెస్ట్ లో వైట్, ఎల్లో, ఆరెంజ్,గ్రీన్ , బ్లూ, పర్పుల్,బ్రౌన్, రెడ్, బ్లాక్ బెల్ట్ వంటి శిక్షణలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పరీక్షలలో విద్యార్థుల శారీరక దృఢత్వం, కిక్స్, పంచెస్, కాటా , క్రమశిక్షణను పరీక్షిస్తారని తెలిపారు. ఐదు సంవత్సరాలు పైబడిన విద్యార్థులకు శిక్షణ ఇస్తామని అన్నారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మహేందర్ రెడ్డి, అకాడమీ సభ్యులు, శిక్షణ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుకా యల్లమ్మ అమ్మవారికి మొక్కుబడి కళ్యాణం!

**నల్లగొండ, క్రైమ్ మిర్రర్:** ఆదివారం సందర్భంగా కనగల్లు మండలం దర్వేశిపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంశ్రీ యల్లమ్మ అమ్మవారికి ఆలయ ముఖ్య అర్చకులు నాగోజు మల్లాచారీ అర్చకత్వంలో ప్రాతః కాలంలో నిజ అభిషేకం చేశారు. అనంతరం అలంకరణ చేసి అమ్మవారికి విశేషం గా కుంకుమ పూజ చేసి మహా మంగళహారతులు ఇచ్చి భక్తులకి దర్శనం భాగ్యం కలిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీరె, సారె వడి బియ్యం పోశారు. భక్తులు అమ్మవారికి మొక్కు బడి కళ్యాణం చేయించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి నిదర్శనం చేసుకున్న భక్తులకి అమ్మవారి ఆశీస్సులు, తీర్ద ప్రసాదం అందచేశారు

## మైలార్‌దేవ్‌పల్లిలో బొడ్రాయి బోనాల ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లిలో బొడ్రాయి బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. నూతనంగా ప్రాణ ప్రతిష్టాపన చేసిన బొడ్రాయి బోనాల పండుగ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి అమ్మవారి దీనెలు ప్రజలందరిపై ఉండాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో బొడ్రాయి అమ్మవారి దయవల్ల సిరిసంపదలతో తలతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు అక్కెం కష్ణయాదవ్, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ యూత్ అధ్యక్షలు అక్కెం రఘుయాదవ్, రావుల భాస్కర్, సీనియర్ నాయకులు డి.రమేష్‌ముదిరాజ్, నోముల రాముయాదవ్, సంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మైసిరెడ్డి, బండ రాజేష్‌యాదవ్, ఏడ్లకాడి సూర్యం, కొంపలి జగదీష్ నేత, ఎగ్గె మహేష్, జి.రాజు, బాలరాజుయాదవ్, ఉప్పల్ శ్రీను, సునీల్, సింహాద్రి, బొంబాయి రవి, చిరంజీవి, నరేష్‌యాదవ్, వెంకటరమణ, వేణుముదిరాజ్, సంతు, సింహాచలం, జగన్‌ముదిరాజ్, మధుచారి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పంచాయతీ కార్యదర్శి మృతి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఏన్కూర్ మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లకావత్ సురేష్ తన ఇంట్లో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. ఆయన మృతి పంచాయతీ కార్యదర్శులు సంఘానికి తీరనిలోటని ఏన్కూరు మండల పంచాయతీ కార్యదర్శిల సంఘం నాయకులు విచారం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా తమతో నిత్యం కలిసిమెలిసి ఉంటూ పలు కార్యక్రమాల్లో సురేష్ చురుకుగా పాల్గొనడం, పంచాయతీ కార్యదర్శిగా తిమ్మారావుపేట గ్రామస్తుల అభిమానం చూరగొన్న లకావత్ సురేష్ మృతి తీరని లోటని పేర్కొన్నారు. సురేష్ మృతి పట్ల మండల ఎంపీఈఓ, జివిఎస్, నారాయణ, ఏన్కూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధీరావత్ సందీప్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు సంతాపం తెలిపారు.

## బీజేపీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృష్టపడి పని చేస్తా

### బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్‌కుమార్




**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రోజు రోజుకు బలమైన శక్తిగా ఎదుగుతుందని బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్‌కుమార్ అన్నారు. నూతనంగా ఆయనను జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు పతంగి రాజ్‌కుమార్‌గౌడ్‌లు నియమించారు. ఈ సందర్భంగా వారికి సాబాద విజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర పదాధికారులకు పెద్దలకు రాష్ట్ర సీనియర్‌నాయకులకు, జిల్లా పదాధికారులకు, పెద్దలకు, జిల్లా సీనియర్ నాయకులు, రాజేంద్రనగర్ అసెంబ్లీలోని నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్, మహిళా, యువమోర్చా నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ భారతీయ జనతా పార్టీని ప్రజలకు చేరువచేసి పార్టీ అభ్యున్నతి కోసం పార్టీ బలోపేతం కోసం నిరంతరం బీజేపీ పార్టీ గెలుపుకోసం కష్టపడి చేస్తానని ఆయన తెలిపారు.

## బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యదర్శిగా పొన్నముని మల్లేష్‌యాదవ్ నియామకం



గండిపేట(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యదర్శిగా పొన్నముని మల్లేష్‌యాదవ్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ కార్యకర్త కష్టాన్ని గురించి గౌరవించే పార్టీ బీజేపీ అని, తన నియామకం కార్యకర్తలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తు, రంగారెడ్డి రూరల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని మల్లేష్‌యాదవ్ స్పష్టం చేశారు. తనకు అండగా నిలిచిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కిస్మత్‌పూర్ గిరిధారి అవిఘ్న అపార్ట్‌మెంట్‌లో రక్తదాన శిబిరం





గండిపేట(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు, కిస్మత్‌పూర్, హైదర్షాకోట్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్(ఏసీఎఫ్) సభ్యులు కిస్మత్‌పూర్ గిరిధారి అవిఘ్న అపార్ట్‌మెంట్‌లో లెట్స్ హెల్ప్ సంపన్ ఎన్జీవో సభ్యులు నికిత, రమీజ్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఏసీఎఫ్ సభ్యులు విజయ్ పద్మనాభన్(12వ దానం), మహేందర్‌రెడ్డి(14వ దానం) విజయ్ సర్బుటే రక్తదానం చేశారు. అధ్యక్షుడు వినయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తలసేమియా వాధిగ్రస్తుల పిల్లలకు సాయం చేయాలని ఈ రక్తదానం చేసినట్లు తెలిపారు. సేకరించిన రక్తం తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు అందజేయనున్నట్లు తెలిపారు.

అర్చకులు.

# అప్పారెడ్డిపల్లి చెరువు కబ్జాలకు వ్యతిరేకంగా గ్రామస్థుల నిరసన

## చెరువుల కబ్జా ఆపాలని, ప్రకృతిని కాపాడాలని డిమాండ్




**రంగారెడ్డి ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న కొత్త చెరువు కబ్జాల వ్యవహారం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. చెరువు ఆక్రమణలను తొలగించాలని గ్రామస్థులు గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇరిగేషన్ అధికారులు గ్రామాన్ని సందర్శించి చెరువు కబ్జాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. అయితే అధికారులు వెళ్లిన రెండో రోజుకే కబ్జాదారులు అలుగు నీటికి అడ్డంగా కట్టలు వేసి, అధికారులు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ సవాల్ విసురుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ చట్టం సెక్షన్--7 ప్రకారం చెరువులు, నాలాలపై ఉన్న ఆక్రమణలను అధికారులు తమ అధికారంతో తొలగించి, ఆక్రమణదారులపై పోలీస్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుంది. అలాగే వాల్టా చట్టం సుప్రీంకోర్టు ఇచ్చిన జగపాల్ సింగ్ స్టేట్ ఆఫ్ పంజాబ్ 2011 తీర్పు ప్రకారం చెరువులు, సామూహిక భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా పేర్కొనబడింది. అయినప్పటికీ ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. అప్పారెడ్డిపల్లి కొత్త చెరువు ఆక్రమణల వల్ల చెరువు వ్యవస్థ దెబ్బతిని భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, దీని ప్రభావం అప్పారెడ్డిపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాలపై కూడా పడే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నాశనం అయితే భవిష్యత్తులో భూముల విలువ కూడా భారీగా పడిపోతుందని వారు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామస్థులు చెరువు వద్దకు చేరుకొని చెరువుల కబ్జా ఆపండి. ప్రకృతిని కాపాడండి అనే నినాదాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సర్వే నంబర్ 168లోని చెరువు ప్రాంతంలో వాల్టా ,ఇరిగేషన్ చట్టాలకు విరుద్ధంగా పలు ఉల్లంఘనలు జరిగాయని వారు పేర్కొన్నారు. అలుగు నుంచి వచ్చే నాలాకు అడ్డంగా ఫెన్సింగ్ వేయడం, నీటి ప్రవాహం అడ్డుకట్టయ్యేలా కట్టలు వేయడం, చౌసెవే మీదుగా నీరు వెళ్లకుండా భూమి ఎత్తు పెంచడం, నాలా ప్రాంతంలో బోర్ వేయడం వంటి చర్యలు జరిగాయని ఆరోపించారు. ఈ కబ్జాలపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని చెరువు ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తోట చంద్రయ్య, బన్నె యాదయ్య, ఉడుతల సత్తయ్య, గుడితండా సాగర్, అడవి రాములు, పల్లేటి నర్సింహా, తోట పాపయ్య, రోడ్డ మల్లయ్య, పల్లేటి యాదయ్య, పులికంటి శ్రీరాములు, పల్లేటి రాములు, పల్లేటి జంగయ్య, పులికంటి యాదయ్య, తోట శ్రీకాంత్, తోట శివ, పల్లేటి శ్రీశైలం, తోట జంగయ్య మరియు గోవింద శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రత దృష్ట్యా వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండలంలో గత కొద్ది రోజులుగా పెరుగుతున్న ఎండలు మరియు తగ్గిపోతున్న భూగర్భ జలాల దృష్ట్యా వరి సాగు చేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని పిట్లం మండల వ్యవసాయ అధికారి బి.వినోద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పొలాన్ని ఎప్పుడూ నీటితో నింపి ఉంచకుండా,నేల పగుళ్లు రాకముందే తడి అందించే 'ఆరబెట్టి తడపడం'పద్ధతిని పాటించాలనీ,పగటిపూట బాష్పీభవనం ఎక్కువగా ఉంటుంది కాబట్టి,సాయంత్రం,రాత్రి లేదా ఉదయం వేళల్లో మాత్రమే పంటకు రైతులు నీరు పెట్టాలనీ,పొలం గట్ల చుట్టూ ఉన్న రంధ్రాలను పూడ్చివేసి,నీరు వృథాగా బయటకు పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,పంట చిరుపొట్ట దశలో ఉన్నట్లయితే,ఎకరాకు 20–25 కిలోల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (ఎంవోపి) వేయడం వల్ల మొక్కకు వడగాల్పులను తట్టుకునే శక్తి లభిస్తుంది వ్యవసాయ అధికారి తెలిపారు.

# అత్తాపూర్‌లో ఈ వేస్ట్ డ్రైవ్

గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలు తమ ఇంట్లోని ఈ వేస్ట్‌ను ప్రత్యేక కౌంటర్లలో అందించాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య సూచించారు. ఆదివారం హుడా కాలనీలో ఎలక్ట్రానిక్ వేస్ట్‌పై డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య అధికారులు, సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్స్, డివిజన్ ఎస్‌డబ్ల్యూ?యఎం, ఎస్‌హెచ్‌జీ మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఈ--వేస్ట్‌పై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్--19 పరిధిలోని ప్రేమావతిపేట, కిస్మత్‌పూర్ వార్డులలో క్యూర్-- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం ఈ--వేస్ట్ కలెక్షన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీఈ రామచంద్రరాజు, రాజేష్, డిపివో స్వాతి, సీవో లక్ష్మణ్‌లు పాల్గొన్నారు. అలాగే ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల సభ్యులు, ఫీల్డ్ టీమ్ కలిసి ప్రజలకు పాత మొబైల్ ఫోన్లు, చార్జర్లు, కంప్యూటర్లు, బ్యాటరీలు వంటి ఈ వేస్ట్‌ను కిస్మత్‌పూర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవేస్ట్ కలెక్షన్ సెంటర్‌కు అందజేయాలని అవగాహన కల్పించారు.

# ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కో కన్వీనర్ గా పసుమర్తి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణా ఇన్ ఛార్జ్ ప్రియాంక కక్కర్ ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్ సుప్రీం కోర్టు లాయర్ అదేశాలు ప్రకారం తెలంగాణా రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ కమిటీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు,వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా రాము గౌడ్, స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ అన్సారీ ఖమ్మం జిల్లా కమిటీ ని నియమించారు నేలకొండపల్లి కీ చెందిన పసుమర్తి శ్రీనివాస్ ను డిస్ట్రిక్ట్ కో కన్వీనర్ గా నియమించారు. పసుమర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కమిటీ ధన్యవాదములు తెలుపుతూ జిల్లా ప్రజా సమస్య ల పై నిరంతరం పోరాడుతాను అని ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు జిల్లా అభివృద్ధి లో విఫలం అయ్యారు అని ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదు అని ప్రతి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరడుతాను అని, వెలుగు మట్ల బాధితుల కోసం కోర్టును ఆశ్రఇస్తాము అని,త్వరలో జిల్లా మొత్తం అన్నిమండలం లో కమిటీ ఏర్పాటు చేసి పార్టీ ని బలోపేతం చేస్తాను మీడియా కు తెలిపారు.

# మర్రిగూడలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్యటన

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా, మర్రిగూడ మండలంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి, ఆదివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ?ముందుగా సరంపేట గ్రామంలో సరంపేట నుండి శివన్నగూడెం వరకు, ఒక కోటి ఎనబై లక్షల వ్యయంతో, నిర్మించనున్న బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని, నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం, శివన్నగూడెం గ్రామంలో లబ్ధిదారులు మారపాకల సత్తిరెడ్డివినోద దంపతులు, నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ గృహాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింపజేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హార్లే ఓనర్స్ గ్రూప్ బంజారా చాప్టర్ సహకారంతో మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెడికవర్డ్ బైక్ ర్యాలీ

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని సందర్భంగా మూత్రపిండాల ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో "మెడికవర్డ్ -- వరల్డ్ కిడ్నీ డే రైడ్" పేరుతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రముఖ బైకర్స్ సమూహం హార్లే ఓనర్స్ గ్రూప్ -- బంజారా చాప్టర్ సహకారంతో నిర్వహించిన ఈ ర్యాలీలో బైక్ రైడర్లు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కిడ్నీ వ్యాధుల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నియోపోలిస్, కోకాపేట వరకు కొనసాగింది. మార్గమధ్యంలో ప్రజలకు కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ముందస్తు పరీక్షల అవసరాన్ని తెలియజేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం, సరైన జీవనశైలి, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా కిడ్నీ వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చు. ఈ దిశగా మెడికవర్ హాస్పిటల్స్ చేపట్టిన ఈ చొరవ ప్రశంసనీయం అని అన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ నెఫ్రాలజీ విభాగం హెడ్ డాక్టర్ కమల్ కిరణ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని మీ కిడ్నీలు బాగున్నాయా, ముందే గుర్తించండి -- కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రానిక్ కిడ్నీ డిసీజ్ అనేది చాలా సందర్భాల్లో ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించకుండా నెమ్మదిగా పెరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10 నుంచి 12 శాతం మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. భారతదేశంలో మధుమేహం,



రక్తపోటు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కిడ్నీ వ్యాధుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. తగినంత నీరు తాగడం, సమతుల ఆహారం తీసుకోవడం, రక్తపోటు మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియమితంగా తనిఖీ చేసుకోవడం ద్వారా కిడ్నీ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చు అని తెలిపారు. అలాగే 40 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల వారిలో, ముఖ్యంగా పురుషుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోందని, మారుతున్న జీవనశైలి కారణంగా యువతలో కూడా కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ దెగ్లూర్కర్ మాట్లాడుతూ రోగులకు చికిత్స అందించడం మాత్రమే కాకుండా, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా మా బాధ్యత. ఈ బైక్ ర్యాలీ ద్వారా కిడ్నీ ఆరోగ్యంపై ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని చేరవేయడం మా లక్ష్యం అని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో బైక్ రైడర్లు, వైద్యులు, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొని కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

# హిందువుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్..



## రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలి..

### బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తిసుధాకర్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ రైతులను కలిసి సంతకాలు సేకరించటం జరిగింది గత శాసనసభ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయటం కొరకు మరియు రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించుటకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా పంటల భీమా పధకం అమలు చేయాలనీ మరియు రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలనీ పాగర్తి సుధాకర్ ప్రభుత్వని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో రైతులను సమీకరిచి సంతకాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వం కి పంపటం జరుగుతుంది అని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్ట సత్యనారాయణ, బీజేపీ మండల నాయకులు పిట్టల సూరిబాబు, తంగేళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, జేల్లా సురేష్, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

### శత్రయ్య పద్మ జన్మదినం సందర్భంగా చీరల పంపిణీ..500 మందికి అన్నదానం

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 15:వాసవి క్లబ్ గ్రేటర్ ఐపిసి సభ్యురాలు



శత్రయ్య పద్మ జన్మదినం సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ చేతుల మీదుగా ఆర్టీసీ మహిళా కార్మికులకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుమారు 500 మందికి అన్నదానం కూడా నిర్వహించారు. సేవా కార్యక్రమం పట్ల ప్రజలు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో గుంటూరు ఈశ్వరమ్మ, గ్రేటర్ వాసవి క్లబ్ కార్యదర్శి చీదల్ల శ్రీనివాస్, దేవకి సరిత, పి.సి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ వ్యతిరేక ప్రభుత్వం

### రైతు భరోసా చెల్లించాలని సంతకాల సేకరణ

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** రాష్ట్రంలో రైతాంగం వ్యతిరేక ప్రభుత్వం పాలన సాగిస్తుందని బీజేపీ మండలాధ్యక్షుడు సాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే రైతు భరోసా అందించాలని కోరారు. రైతాంగం సమస్యల ను పరిష్కరించే వరకు పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన లు చేపడతామని పేర్కొన్నారు. అందులో భాగంగానే రైతుల సంతకాల సేకరణ ఉద్యమం ను చేపట్టినట్లు. తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం కు తగిన 'గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి పసల్ బీమా తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా పంటల పథకం ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, తంగేళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, సురేష్, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



### సెక్యులరిజం ముసుగులో హిందుత్వాన్ని కించపరచడం కాంగ్రెస్ కు ఫ్యాషన్ అయింది.

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** సెక్యూలరిజం ముసుగులో హిందూ ధర్మాన్ని హిందూ దేవి దేవతలను విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందని హిందుత్వాన్ని ఎవరు విమర్శించిన నాలుక చీరేస్తామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ హెచ్చరించారు. పీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా మానకొండూర్ ఎమ్మెల్యే వేదమంత్రోచ్చరనాల మధ్య ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బ్రాహ్మణులు చదివిన వేద మంత్రాలు లంజకొడుక, లమిడికొడుక అన్నట్లు ఉన్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశాయని పక్కనే ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా సామెల్ వ్యాఖ్యలను ఖండించక పోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యేను కాంగ్రెస్ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల ఓట్లతో గెలిచి హిందువుల మనోభాలను కించపరచిన ఎమ్మెల్యే భేషరతు గా క్షమాపణలు చెప్పాలన్నారు.ఇటీవల హైదరాబాదులో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి కూడా హిందూమతంలో పెండ్లి కానోల్లకు ఒక దేవుడు మందు తాగే వాళ్లకు ఎల్లమ్మ, పోచమ్మ రెండు పెళ్లిళ్లు చేసుకుంటునోళ్లకు మరో దేవుడు కల్లు,కోడి తినేటోల్లకు ఇంకో దేవుడు అంటూ కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడి కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. హిందువుల ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి గొడ్డు మాంసం,పంది మాంసం తినే వారి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. హిందూ సంప్రదాయ పెళ్లిల్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి చారు ఔరత్ చాలిస్ బచ్చే అనే వాళ్ల గురించి మరియు స్వేచ్ఛ పేరుతో విచ్చలవిడి శృంగారాన్ని ప్రోత్సహించి కాంట్రాక్టు వివాహాలు చేసుకునే మతాల గురించి ఎందుకు మాట్లాడలేదని సెక్యులరిజం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ హిందూ దేవి దేవతలు హింసవాదులని అందుకే త్రిశూలం,శంకు,చక్రం, ఖడ్గం లాంటి ఆయుధాలు కలిగి ఉన్నారని చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలు మరచిపోకముందే ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలు కేవలం ఓటు బ్యాంకు కోసమేనని అన్నారు. గత ముఖ్యమంత్రి హిందూ గాల్లు, బొందుగాల్లు అన్నందుకు హిందువులు బొంద పెట్టారని హిందువులు సౌమ్యులు అమాయకులు అని ఏది మాట్లాడిన చెల్లుతుందన్న ధోరణిలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని హిందువులు పాతాలంలోకి పాతిపెట్టి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఈసమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణహరి, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, జున్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

# రూ.250 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

## 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్







**గండిపేట(క్రైం మిర్రర్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని రాంబాగ్ సర్వే నెంబర్ 354/1, 354/2, 354/3లలో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దీని విలువ రూ.250 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. చుట్టూ దేవాలయాలు, మధ్యలో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమికి అనుకుని సిక్కులకు సంబంధించిన సమాధి ఉంది. ఒక వైపు దేవాలయాలకు కేటాయించాలని, మరో వర్గం సిక్కులకు ఇవ్వాలని స్థానికంగా ఎప్పటి నుంచో వివాదం నెలకొని ఉంది. ఎవరికి వారు తమదంటూ వాధిస్తూ వచ్చారు. ఇటీవల సిక్కులు తమకు ఈ భూమిని కేటాయించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ స్థలం విషయంపై సరైన నిర్ణయం తీసుకోవాలని జనవరి నెల 29న జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించారు. ఇందుకు గాను 3 నెలల సమయం ఇచ్చింది. ఈ లోగా సిక్కు మతస్తులు 2.34 ఎకరాల చుట్టూ టిన్‌షిట్లతో ప్రహారీ నిర్మించి వారి



ఆదీనంలోకి తీసుకున్నారు. దీంతో వివాదం తలెత్తింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

**హైడ్రా కమిషనర్ పరిశీలన...**

మీడియాలో వచ్చిన కథనాలతో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఇటీవల పరిశీలీఇంచారు. ఇరువర్గాలతో మాట్లాడి సంబంధిత పత్రాలను పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం టిన్ షీట్లతో వేసిన ప్రహారీని తొలగించారు. ఆవెంటనే 2.34 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు. అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా హైడ్రాతో కలిసి పోలీసులు, రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. సిక్కుల సమాది ఉన్న స్థలం 366 గజాల స్థలాన్ని వదిలిపెట్టి మిగతా భూమి చుట్టూ ఫెన్సింగ్ వేశారు. దీంతో అక్కడ సమస్య పరిస్కారం చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి హైడ్రా కాపాడిందంటూ కొనియాడారు.

## పంచాయతీల అభివృద్ధి లో సిబ్బంది కీలకపాత్ర ప్రజాపాలన

## ప్రగతి ప్రణాళికలో సిబ్బందికి ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి పంచాయతీల అభివృద్ధి లో సిబ్బంది పాత్ర కీలకమని రాజేశ్వరపురం సర్పంచ్ దండా రంగయ్య పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం లో ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం సిబ్బంది ని ఘనంగా సన్మానించారు. శానిటేషన్ కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు... పంచాయతిలో ప్రజల ఆరోగ్యంగా ఉంటున్నారంటే సిబ్బంది యొక్క కృషి అన్నాడు. తెల్లవారు జామునుంచి... రాత్రి వరకు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. సిబ్బంది ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపాడు. జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా ఉండేందుకు సిబ్బంది శక్తి వంశంలేకుండా కృషి చేయాండి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉప సర్పంచ్ రాసాల నవీన్, వార్డు సభ్యులు చలవాది రామారావు, దండా నరసింహారావు, యలమద్ది లెనిన్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



### గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం చర్యలు

### అప్పన్నను దర్శించుకున్న హోంమంత్రి అనిత

విశాఖపట్నం: ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత గురించి ఆందోళనలు తలెత్తుతుండటంతో రాష్ట్రంలో ఏవిధమైన సంక్షోభం రాకుండా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఆర్టీజీఎస్ రాష్ట్రానికి గుండెలాంటిదిగా హోంమంత్రి పేర్కొన్నారు. అధికారులకు సీఎం చంద్రబాబు తగిన ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్యాస్ సరఫరా సాఫీగా సాగేలా చూస్తున్నట్లు హోంమంత్రి వివరించారు. దయచేసి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.